# పట్టణాలకు దీటుగా గ్రామాలు అభివృద్ధి

- సీఎం కేసీఆర్ ఆశీస్సులతో పల్లెలను అభివృద్ధి చేసుకున్నాం
- రుద్రారం అభివృద్ధిలో ముందంజలో ఉంది
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, అక్టోబర్ 7 : పట్టణాలకు దీటుగా గ్రామాలను అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని రుద్రారంలో ఎమ్మెల్యే రూ. 5.7 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీస్సులతో పటాన్‌చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుంచానన్నారు. గ్రామాలనే సైతం పట్టణాలకు తీసిపోని మౌలిక వసతులతో అభివృద్ధి చేశామన్నారు. అద్భుతమైన రహదారులను వేయడంతో గ్రామాలకు రాకపోకలు సులభతరం అయ్యాయన్నారు. మారుమూల గ్రామాల్లోనూ వాకింగ్ ట్రాక్‌వంటి ఆధునిక సౌకర్యాలు కల్పించామన్నారు. పార్కులు, పల్లె ప్రకృతివనాలు, నర్సరీలు, పచ్చని మొక్కలు అభివృద్ధి చేశామన్నారు. పారిశుధ్యంలోనూ ఘనవిజయం సాధించామన్నారు. డంప్‌యార్డులు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలను నిర్మించామన్నారు. క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి క్రీడాకారులకు అండగా ఉంటున్నామన్నారు. ఎన్నికల్లో చేసిన హామీలను వందశాతం నెరవేర్చామన్నారు. హామీ ఇవ్వని వాటికి సైతం నిధులను ఇచ్చి పనులు పూర్తి చేశామన్నారు. రుద్రారం జాతీయ రహదారినుంచి గీతం యూనివర్సిటీ వరకు రూ. 2.25కోట్ల అంచనాతో రోడ్డును వేస్తున్నామన్నారు. మహిళా సమక్య భవనం, మార్కెట్‌యార్డు, సీసీ రోడ్డు నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. రుద్రారం గ్రామం అభివృద్ధిలో ముందున్నదని కొనియాడారు. సర్పంచ్ సుధీర్‌రెడ్డి, పంచాయతీ పాలకవర్గం పనితీరు బాగుందని ఎమ్మెల్యే ప్రశంసించారు.

**గణపతిగూడెంలో బతుకమ్మ చీరల పంపిణీ**

గణపతి గూడెంలో ఎమ్మెల్యే మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. మహిళలకు సీఎం కేసీఆర్ పెద్దన్నగా నిలిచి బతుకమ్మ పండుగకు చీరలు అందజేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సుష్మాశ్రీవేణుగోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ సుప్రజావెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు సుధీర్‌రెడ్డి, జగన్, ఎంపీటీసీ మన్నెరాజు, పార్టీ మండల అధ్యక్షుడు పాండు, యాదయ్య, బలరాం, నర్సింహరెడ్డి, మాజీ ఎంపీటీసీ పట్నం శశికళ పాల్గొన్నారు.

**ఆలయాలు, చర్చి నిర్మాణాలకు సహకారం**

బొల్లారం, అక్టోబర్ 7 : ఆలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపాలిటీలోని శ్రీరామ్‌నగర్ కాలనీలో బసవేశ్వరస్వామి, బీసీ కాలనీలో మద్దిరాల్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణాలకు ఎమ్మెల్యే రూ. 5లక్షల చొప్పున భారీ విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

గాంధీనగర్‌లో నిర్మిస్తున్న శంకర్ పాస్టర్ చర్చి నిర్మాణానికి లక్షా రూపాయలను నిర్వాహకులకు అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆలయాలు, ప్రార్థన మందిరాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందించి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యేను నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు, కౌన్సిలర్ చంద్రారెడ్డి, మున్సిపల్ శాఖ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు భరత్‌చారి, విఠల్‌చారి, చర్చి పాస్టర్లు పాల్గొన్నారు.


రుద్రారంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి


ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిసిన బొల్లారం ఆలయ కమిటీ సభ్యులు

## కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్

కొండాపూర్,అక్టోబర్ 7 : బీఆర్‌ఎస్ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని తెలంగాణ హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చింతాప్రభాకర్ తెలిపారు. శనివారం కొండాపూర్ మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త ప్రమాదవశాత్తు మరణించడంతో బీఆర్‌ఎస్ సభ్యత్వం ఉండటం వలన ప్రమాదబీమా రూ. 2లక్షలు మంజూరు కాగా ఆ చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి తెలంగాణ రాష్ట్రంలోనే సంగారెడ్డి నియోజకవర్గానికి ఎక్కువ తీసుకొచ్చానన్నారు. ఆపదలో ఉన్న వానికి సీఎంఆర్‌ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చర్లగోపులారం గ్రామానికి చెందిన అంజాగౌడ్‌కు ఆరోగ్యం బాగలేనందున చికిత్స కోసం ఎల్వోసీ పత్రాన్ని అందజేశామన్నారు. కొండాపూర్ మండలానికి ఇంత పెద్ద ఎత్తున నిధులను అందించిన సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సత్యనారాయణ, సర్పంచ్ ప్రకాశ్, సీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు విఠల్, నాయకులు పాల్గొన్నారు.


ఎల్వోసీ అందజేస్తున్న కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్


## శరవేగంగా అభివృద్ధి పనులు

అమీన్‌పూర్, అక్టోబర్ 7: అమీన్‌పూర్ మున్సిపల్‌లోని 20వ వార్డు సాయిభగవన్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్కుని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్‌లోని ప్రతి కాలనీలో పార్టీలకు అతీతంగా అభివృద్ధిని ఎమ్మెల్యే సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ అనిరుధ్ రెడ్డి, బోయిని బాల మణిబాలరాజ్, కో-ఆప్షన్ సభ్యుడు తలారి రాములు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.


పార్కును ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

## ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ

బొల్లారం, అక్టోబర్ 7: నగరానికి చెందిన బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు బొల్లారం మున్సిపల్‌లోని బీసీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు స్మార్ట్ టీవీ, కంప్యూటర్, ప్రింటర్లు వితరణ చేశారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్గనైజేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, రమేశ్ స్మార్ట్ టీవీ, కంప్యూటర్, ప్రింటర్‌ను హెచ్‌ఎం శశిధర్‌కు అందజేశారు. హెచ్‌ఎం శశిధర్ ఆర్గనైజేషన్ ప్రతినిధుల సేవలను అభినందించారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి వారిని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ సభ్యు లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బీసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలకు స్మార్ట్ టీవీ, కంప్యూటర్ అందజేస్తున్న బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు

## ఇస్రితాబాద్‌లో పశువైద్య శిబిరం

సదాశివపేట, అక్టోబర్ 7 : మండలంలోని ఇస్రితాబాద్‌లో పశుగణాభివృద్ధి, పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో శనివారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 48పశువులకు గర్భకోశ చికిత్సలు, జనరల్ కేసులు 125, రిపీట్ బ్రీడ్స్ నాలుగు, కృత్రిమ గర్భధారణ 3, చూడి పరీక్షలు 28 లేగ దూడలు, 85పశువులకు నట్టల నివారణ మందులు వేశారు. అనంతరం పశువైద్యాధికారి సంతోష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ పశువులకు రోగాలు రాకుండా ముందు జాగ్రత్తగా టీకాలు వేయించాలన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్‌ఎస్ రత్నప్రసాద్**

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 7 : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తారా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్‌ఎస్ రత్నప్రసాద్ సూచించారు. విశ్వభారతి న్యాయ కళాశాల సహకారంతో మత్తు పదార్థాల వాడకం– సామాజిక మాధ్యమాల ప్రభావం అనే అంశంపై శనివారం స్థానిక తారా ప్రభుత్వ కళాశాల సెమినార్ హాల్‌లో ఇంటర్నల్ కాంప్లియన్స్ కమిటీ, కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల ప్రభావంతో యువత మత్తు పదార్థాల వైపు ఆకర్షితులవుతున్నారని వివరించారు. మత్తుపదార్థాలకు అలవాటుపడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. సామాజిక మాధ్యమాల్లో హెరాయిన్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు సంబంధించిన వివిధ వెబ్‌సైట్‌లలో తమ వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లో వెల్లడించరాదని స్పష్టం చేశారు. మత్తు పదార్థాలు సరఫరా చేసినా, వినియోగించినా నేరమన్నారు. కార్యక్రమంలో విశ్వభారతి న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భవానీ, తారా కళాశాల వైస్ ప్రిన్సిపాళ్లు ప్రవీణ, డాక్టర్ వెంకటేశం, ఐసీసీ కన్వీనర్ డాక్టర్ విజయ, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ విశ్వేశ్వరశర్మ, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ పద్మజ, ఐసీసీ సభ్యులు డాక్టర్ జోత్స్న, సంతోషి, న్యాయ కళాశాల, తారా కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


యువతకు దిశానిర్దేశం చేస్తున్న తారా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్‌ఎస్ రత్నప్రసాద్

## ట్రస్మా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రభు

సదాశివపేట, అక్టోబర్ 7: తెలంగాణ రికగ్నైజ్‌డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా ) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సదాశివపేట శాంతినికేతన్ పాఠశాల కరస్పాండెంట్ మాలిపటేల్ ప్రభు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాలిపటేల్ ప్రభు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతలు అప్పజెప్పినందుకు ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్‌రావు, ప్రధాన కార్యదర్శి మధుసూదన్, జిల్లా చైర్మన్ పూసల లింగాగౌడ్, జిల్లా గౌరవ అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు వెంకటేశం, ప్రధాన కార్యదర్శి ఆంథోనిరెడ్డి, జిల్లాలోని పాఠశాలల యాజమాన్యాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్మా ఏ కులానికో మతానికో సొంతం కాదని, యాజమాన్యాల సమస్యల కృషికి మనస్ఫూర్తిగా పని చేస్తానని తెలిపారు.

## ప్రజా సమస్యలు పరిష్కారమే బీఆర్‌ఎస్ లక్ష్యం

రామచంద్రాపురం, అక్టోబర్ 7: ప్రజా సమస్యలు పరిష్కారమే బీఆర్‌ఎస్ లక్ష్యమని కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్ అన్నారు. శనివారం ఆర్సీపురం డివిజన్‌లోని మల్లికార్జుననగర్‌కాలనీలో రూ. 50లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారథ్యంలో బల్దియా డివిజన్లు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని తెలిపారు. ప్రజలకు కావాల్సిన మౌలికసదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తున్నదన్నారు. గతంలో ఎప్పుడూ జరగని అభివృద్ధి బీఆర్‌ఎస్ హయాంలో జరుగుతున్నదన్నారు. ఆర్సీపురం డివిజన్‌లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఇటీవల సీఎం కేసీఆర్ ఆర్సీపురం డివిజన్‌కు ప్రత్యేకంగా కేటాయించిన రూ. 10కోట్ల నిధులతో కూడా అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో ఏఈ ప్రభు, కాలనీ అధ్యక్షుడు రఘురాంరెడ్డి, విఠల్, కిష్టారెడ్డి, సత్యనారాయణ, అరుణ్‌సింగ్, శ్రీను, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.


సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ పుష్పానగేశ్

## ప్రభుత్వ పాఠశాలల్లో నోటు పుస్తకాలు పంపిణీ

సంగారెడ్డి, అక్టోబరు 7: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు 'పట్నం మాణిక్యమ్ ఫౌండేషన్' సభ్యులు ఉచితంగా నోటు పుస్తకాలు అందజేశారు. శనివారం మండలంలోని ఫసల్‌వాది ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటుపుస్తకాలను ఫౌండేషన్ సభ్యుడు రవితేజ పంపిణీ చేశారు. ఉపాధ్యాయులకు అవసరమైన సామగ్రికి ఆర్థిక సాయం చేశారు.

నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలకు ఫౌండేషన్ తరపున ఆర్థికసాయంతో పాటు విద్యార్థులకు నోటు, పాఠ్యపుస్తకాలు అందజేస్తుందని రవితేజ వివరించారు. మండలంలోని హనుమాన్‌నగర్, గౌడిచర్ల, ఇస్మాయిల్‌ఖాన్‌పేట్, కంది మండలంలోని ఆరుట్ల, చిద్రు ప్ప, బేగంపేట్, బ్యాతోల్, ఎర్దనూర్, ఎర్దనూర్ తండాల్లో పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువసేన నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.